# ఆడువాళ్ళ మాటలకు అర్థాలు...



సాయంకాలం ఆరున్నరైంది. అప్పుడే మేరేజి పేలెస్‌కు ఓ మేరేజి రిసెప్షన్‌కు వెళ్ళి వచ్చారు— జయరాం, వసంతలు. రిసెప్షన్ బ్రహ్మాండంగా ఉంది. రెండు బెంగాలీ స్వీట్స్, కాజూపకోడా, సొమాసా, ఐస్‌క్రీమ్ పెట్టారు. సిటీలోని 'ఎలైట్' చాలామంది వచ్చారు. వయస్సులోని మగువలు చాలామంది ఖరీదైన, రంగు రంగుల చీరలు, నగలు ధరించి కలర్‌ఫుల్‌గా వచ్చారు. అలాంటి వారితో రిసెప్షన్ షామియానా అంతా 'ఫ్యాషన్ పారేడ్'లా వుంది. తన ఫ్రెండ్ మేరేజ్ రిసెప్షన్ అయినప్పటికీ, వసంత ఎందుకో ఆనందంగా వుండలేకపోయింది. ఆమె హృదంతరాళంలో ఏ మూలనో మబ్బులు పట్టి మసక చీకటి వ్యాపించింది: 'సంకుచిత స్వభావం' తాలూకు ఇన్ ఫ్లూయంజా జ్వరం నూటనాలుగు డిగ్రీలు వుండగా, రిసెప్షన్‌లో వీణ కచేరీ ఉన్నప్పటికీ, భర్తను తొందరపెట్టి, త్వరితంగా ఇంటికి తోడ్కొని వచ్చింది వసంత.

ఆమె ప్రవర్తనలో అకస్మాత్తుగా వచ్చిన అసాధారణ పరిణామానికి జయరాం ఆశ్చర్య పోయాడు. కారణాలు అతనికి అంతుపట్టలేదు. ఆడవాళ్ళ మనసులు వర్షాకాలపు మేఘాలని అతనికి తెలియకపోలేదు.

ఇంట్లోకి వచ్చీ రావడంతోనే వసంత హేండ్ బ్యాగ్‌ను కుర్చీమీదకు విసరివేసింది. కట్టుకున్న ప్రింటెడ్ నైలెక్స్ చీరను విప్పి బెడ్ మీద

తాళ్ళూరి కృష్ణకుమారి



## చీరల మీదికి

ప్లెయిన్ చీరలు కట్టుకోవటం కన్నా వాటి మీద ఎంబ్రాయిడరీగాని, పెయింటింగ్‌గాని, అప్లిక్ వర్క్ గాని, పూసలుగాని కుట్టుకొని కట్టుకొంటే చక్కగా వుంటుంది. కలర్ చీరకయితే చీర రంగులోనే కాస్త డార్క్‌లో ఇవి చేస్తే ఆకర్షణీయంగా వుంటుంది. చీర పూర్తిగా కాక, అక్కడక్కడా చేస్తేనే నాజూకుగా వుంటుంది.

ఆ మధ్య కచ్‌వర్క్, చమ్కీలు కలిపి కుట్టుకొనేవారు. అవి కాస్త పెద్ద డిజైన్స్ వుండేవి. ఇప్పుడు చిన్న చమ్కీలు చుక్కల్లాగ చీర నిండా కుట్టుకొంటున్నారు. డబ్బు ఇస్తే కుట్టి ఇచ్చేవా రున్నారు. కాని అది వేరే విషయం. స్వయంగా కుట్టుకొంటే తప్ప, తృప్తిలోని ఆనందం తెలిసిరాదు.

ఇప్పుడు ఆర్గండి మీద అప్లిక్‌వర్క్ చేసి, పైపింగ్ కుట్టటం ఫ్యాషన్. అప్లిక్‌కు వాడే గుడ్డ సాదాది కాక చుక్కలు వుండేది ఎన్ను కొంటున్నారు. ఇది చాలా బాగా కనిపిస్తుంది. ఫాషన్‌ను బట్టి మన అభిరుచి కూడా మారుతుం టుంది కదా! అప్లిక్ వర్క్‌కు డిజైను ఎవరి కిష్టమొచ్చింది, నచ్చేది – అంటే వ్యక్తి రంగుకు, ఒడ్డుపొడుగుకూ మ్యాచ్ అయ్యేది వేసుకోవాలి. పెద్ద పువ్వుకు విడి విడి రేకులు కుట్టుకోవచ్చు. లేదా పేకముక్కలోని నాలుగు డిజైనులు వాడుకోవచ్చు. అతి చిన్న పువ్వులయితే చీర నిండా కుట్టుకోవచ్చు. అప్లిక్ చేయటానికి ఏ గుడ్డ వాడుతామో అదే గుడ్డ చోళీకి కూడా ఉపయోగించాలి. మిషన్ మీద చేస్తే తొందరగా అయిపోతుంది.

నేను నీలం రూబీ చుక్కల గుడ్డలో తెల్ల పెద్దా పురం సిల్కు చీర మీద క్లావర్ డిజైన్ అప్లిక్ చేశాను. క్రింద పూర్తి అంచుకు, పైన పైట కొంగుకు కలిపి 60 క్లావర్స్ పట్టాయి. దీనికి, చోళీకి కలిపి ఒకటింబావు మీటరు గుడ్డ పట్టింది. ముందు కావలసిన ముక్కలు కత్తిరించుకొని వాటిని చిన్న చిన్న టాకాలు పోసి గుడ్డకు అతికించి, ఆ తర్వాత చుట్టూ కాజాకుట్టు కుట్టాలి. ఎంత నిదానంగా చేసినా వారం, పది రోజులలో అయి పోతుంది.

రెండవ చీరకు పూసలు కుట్టాను. ముందు పూసలతో కావలసిన పువ్వులు కుట్టుకొని వాటిని డిజైనులాగా అమర్చి చీరకు కుట్టాలి. విప్పటానికి సులభంగా వచ్చేలా కుట్టుకోవాలి. ఇలాంటి పువ్వులు చీరలకేగాక పిల్లల పరికిణీలకు కూడా బాగుంటుంది. వెలుగు సోకితే పూసలు తళతళా మెరుస్తూ వింత కాంతితో ప్రకాశిస్తూ వుంటాయి. పూసలు బరువు కాబట్టి మరీ ఎక్కువ కుట్టుకోక అక్కడక్కడ కుట్టుకోవాలి. తెల్ల షిఫాన్ మీద మూడు పెద్ద డిజైనులు వచ్చేలా కుట్టాను. పైటకు ఒకటి, కుచ్చెళ్ళకు అటొకటి, ఇటొకటి మొత్తం మూడు కుట్టాను. ఒక్కొక్క దానికి 6 చక్రాల లాంటి పువ్వులు, ఒక నక్షత్రం పువ్వు చొప్పున 18 పెద్ద పువ్వులు 3 చిన్న పువ్వులు కుట్టాను.

చీరల మీద కుట్టటం ఒక యజ్ఞమయితే వాటిని ధరించడం మరీ కష్టమయిన పని. డిజైన్ సరిగా కనిపించేలా సర్దుకొని కట్టుకోవాలి; పైగా అవి ఏమాత్రం చెదరిపోకుండా వుంచుకోవాలి. ప్రతి చీరకు ఫాల్స్ తప్పనిసరిగా వుండాలి. అవి లేక పోతే చీర పాడవుతుంది. వనితనం అంతా ఆకర్ష ణీయంగా చీర కట్టుకోవటంలోనే వుంది.

—మంగళా కందూర్

పడవేసింది. పాత వాయిల్ చీరను చుట్టుకుంది. మెడలోని మామిడిపిందెల నెక్లెసును తీసి డ్రాయరుమీద పెట్టింది. ఒంకెల గాజుల్ని గిరవాటేసింది. ఈ చేష్టల్లో ఆమె కోపజ్వాలల ఉష్ణోగ్రతను అంచనా వేసుకున్నాడు జయరాం.

"ఏం జరిగింది వసంతా? వంట్లో బావుండ లేదా!" అన్నాడు జయరాం ఆ గదిలోకివచ్చి, లైటువేసి.

"బాగుండకేం! బండరాయిలా వున్నాను." అంది వసంత మొహాన్ని ముక్కోణంగా చిట్లిస్తూ.

"మరి–?"

"మరీ, గిరీ లేదు! నన్నికనుంచి నలుగు ర్లోకి తీసుకెళ్ళకండి. నలుగుర్లో నిలువుగా తలెత్తు కొని తిరిగే తాహతు నాకు లేదు. చూశారుగా! రిసెప్షన్‌కు వచ్చిన అమ్మలక్కలు ఎన్నెన్ని రకాల, ఎంతెంత ఖరీదుగల మంచిచీరలు కట్టు కొచ్చారో! అందరికంటే నేను కట్టుకున్న చీరే దిగదుడుపుగా వుంది. ఆ మాత్రం గ్రహించ లేరూ!"

"అయితే–?"

"అయితే గియితే ఏముంది? పెళ్ళయి నాలుగేళ్ళయింది. ఒక్కసారైనా మురిపానికైనా మోజు పడైనా ఓ మంచి చీర తెచ్చి నా మొహాన పడేశారా?....లేదు. ఆ మాత్రం ఇంగితజ్ఞానం వుండక్కర్లా! ప్రతిదీ చెప్పించుకోవాలా? లోకంలో అందరి మొగుళ్ళూ బెల్లం కొట్టిన రాళ్ళులా వుంటున్నారా? ఇందాక ఆ సరోజ కట్టుకున్న వైలెట్ పెట్రాక్స్ చీర బావుంది, ఎక్కడ కొన్నావన్నాను. "అబ్బే! నేను కొన లేదండీ! మావారు బొంబాయి నుంచి పట్టుకొచ్చారు. ఇలాంటివి నాకు బహుమానాలుగా పట్టుకురావటం మా వారికి పెద్ద సరదా సుమండీ!" అందామె. మొహాన్ని పొద్దుతిరుగుడు పువ్వంత చేసుకున్నాను. నా తల తోటకూర కాడలా వాలిపోయింది. ఏం చేసేది? అలాంటి భాగ్యానికి నేనెప్పుడైనా నోచు కున్నానా? నేనూ మనిషినే! నాకూ అలాంటి చిన్న సైజు కోర్కెలుంటాయనీ, నేను కట్టుకున్న చీరెను ఎక్కడ కొన్నారని సాటి ఆడది అడిగితే మా ఆయన ఏ బెంగుళూరు నుంచో తెచ్చారనీ, నేను పెట్టుకున్న నగ ఎక్కడ చేయించారని ఎవరైనా అడిగితే మా వారు ఏ మద్రాసులోనో కొన్నారనీ చెప్పడానికి ఆస్కారమేమైనా వుందా? అయ్యో, రాత! ఈ బ్రతుక్కి అంత అదృష్టం

కూడానా!'' అంది వసంత ఒక్కొక్క వాక్యాన్ని రబ్బరు ముక్కలా సాగదీస్తూ.

అప్రతిభుడై నిలబడిపోయాడు జయరాం — భార్య విసుర్లకూ, కసుర్లకూ. ఆమె తూర్పారలో కొంత నిజం లేకపోలేదు. ఆమె వ్యథ వెనక వున్న కారణాలు సమంజసమైనవే! తాను ఎప్పుడూ ఆమెకు బహుమానంగా, అనురాగ చిహ్నంగా, అప్యాయతకు ఆనవాలుగా ఓ చీర గానీ, ఓ నగగానీ తీసుకురాలేదు. ఆదాయానికీ, ఖర్చులకూ బడ్జెట్ అంతంత మాత్రంగా వున్నా, తనకి ఆ ఆలోచన ఎప్పుడూ రాలేదు. ఖర్చులు నీడలా ఎప్పుడూ అంటిపెట్టుకొని వుండేవే! ఖర్చులో ఖర్చు. వచ్చే నెల జీతం రాగానే ఆమెకు ఓ మంచి చీర తీసుకురావాలి. తన సొంత ఖర్చులు కొంత తగ్గించుకొంటే–ఆదాయవ్యయాల బాలెన్స్ కుదురుతుంది–అనుకున్నాడు జయరాం దృఢంగా.

నెల జీతం వచ్చింది.

ఆఫీసు వదలగానే నేరుగా బజారుకు వెళ్ళాడు జయరాం భార్యకు ఓ మంచి చీర కొనటానికి. మళ్ళీ ఆలస్యమైతే ఆలోచనకు ఎక్కడ భంగం కలుగుతుందోనని, ఏ క్షణంలో అవసరమైన అదనపు ఖర్చులు వొచ్చి పడతాయోననీ, జీతం అందిన రోజునే అర్ధాంగిని ఆశ్చర్యంలో ముంచెత్తు దామనీ జయరాం వెంటనే ఓ పెద్ద షాపుకెళ్ళి పసందైన ఓ చీరను ఎంచుకొని, చెప్పిన ధరకు బిల్లు చెల్లించి, నిండైన సంతోషంతో యింటి కొచ్చాడు.

తలుపు తీస్తూనే "ఏమిటండీ! ఆ ప్యాకెట్?'' అంది వసంత నుదురు మీద అర్ధచంద్రాకారంలో ఆశ్చర్యాన్ని వెలిబుచ్చుతూ.

"చెప్పుకో, చూద్దాం!'' అన్నాడు జయరాం సస్పెన్సును సృష్టించే మందహాసంతో.

ఆమె మొహంలో చిరాకు చిరుగా తలెత్తింది.

"సబ్బు ప్యాకెట్టా?''

"ఉహూఁ!''

"ఎండుమిర్చా?''

మొహాన కారపు నీళ్ళు చల్లినట్లయింది జయరాంకు. వెంటనే ఆ ప్యాకెట్‌ను భార్య చేతికిచ్చాడు. ఆమె గబగబా విప్పి చూసింది.

"ఎవరికీ చీరె?'' అంది వసంత నిమ్మకు నీరెత్తిన నిర్లక్ష్యంతో.

నీటిలో పడ్డ ఉప్పుగడ్డ అయినాడు జయరాం.

"ఇంకెవరికి? నా దేవిగార్కి''

"ఎంత?''


"ఆఁ! ఎంతోనా? నూటయాభై మూడు రూపాయల అరవై పైసలు.''

గాలిగంగమ్మలాగ విరుచుకుపడింది వసంత.

"సిగ్గులేకపోతే సరి! ఇప్పుడేమైనా పెళ్ళా పేరంటమా–అంత ఖరీదు పెట్టి చీర కొనడానికి? మీ దగ్గర రూపాయలు తుప్పుపట్టి పోతున్నాయా? ఆ మాత్రం బుద్ధి వుండక్కర్లేదటండీ? అయినా ఆ రంగేమిటి? ఆ డిజైనేమిటి? సంసార స్త్రీలు కట్టే చీరేనా ఇది! జీతంరాళ్ళతో నెల గడపడమే అంతంత మాత్రంగా వుంటే ఈ అధ్వాన్నపు ఖర్చులేమిటంటా! ఈ చీర నాకేం అక్కర్లేదు!''

నోరు ఎండిపోయి, కనురెప్పలు కిందికి వాలక-నిలబెట్టిన పోస్టరు బొమ్మలాగ ఉండి పోయాడు జయరాం. కొన్ని క్షణాల తర్వాత తేరుకొని, క్షమాపణ చెప్పుకొనే ధోరణిలో– "మొన్న నువ్వేగా అన్నావు....'' నీళ్ళు నమిలాడు.

"ఏమన్నాను! – మిమ్మల్ని ఇంత ఖరీదు పెట్టి ఈ కొరగాని చీర తెమ్మన్నానా? అయ్యో! అయోమయం! మీరసలు ఇంత అడవి మనుషుల నుకోలేదు! ఏదో అప్పుడు ఆ ఆవేశంలో అన్నాను గానీ, ఇప్పుడు నాకు చీరలకు కొరతేమిటి? ఆరే ళ్ళకు సరిపడా వున్నాయి. అయినా ముందు నాతో ఎందుకు చెప్పలేదు? ఈ డబ్బు పెడితే ఓ మంచి ముక్కుపుడక వచ్చేది. ఓ నగైనా వచ్చేది! ఎంత తొందరపడ్డారు? మగవాళ్ళ మోజులు ఇలాగే తగులడతాయి. పెట్టే డబ్బు పెడతారు. చేసే ఖర్చు చేస్తారు. మనసుకు తృప్తివుండదు. నూటయాభై రూపాయల్ని నిలువునా బుగ్గిచేశారే! నా మాటల్నీ, మనసునూ మీరింకా అర్థం చేసుకోలేదంటే....!'' అవిధంగా వసంత వాగు తూనే వుండగా, మెదడంతా బండబారిపోయి, గబగబా బాత్‌రూమ్‌లోకి వెళ్ళాడు జయరాం ఓ చెంబెడు నీళ్ళు నెత్తిమీద గుమ్మరించుకోవ డానికి. □



కుమారి ఎమ్. వి. ఎల్. కమలాదేవి

కేరాఫ్ శ్రీ కె. సూర్యనారాయణమూర్తి బి. ఏ.,
రిటైర్డ్ డిప్యూటీ కలెక్టరు, మోబర్లీపేట
అమలాపురం–533 201

ఇంటర్మీడియట్ సీనియర్ చదువుతున్నారు. వయస్సు 17 సం॥లు. అన్ని రకాల ఆటలు ఆడటం, కథలు వ్రాయటం–హాబీలు.

కుమారి డి. సుశీల కుమారి

కేరాఫ్ శ్రీ డి. రామమోహన్‌రావు, మేనేజరు
స్టేట్‌బ్యాంక్ ఆఫ్ మైసూరు
హిరియూరు–కర్ణాటక స్టేట్

వయసు 14 సం॥లు. ఎస్. ఎస్. ఎల్. సి. చదువుతున్నారు. ఫోటోలు తీయటం హాబీ.

కుమారి కె. శ్యామలా రెడ్డి

రామకృష్ణారావు పేట
మునగాల వీధి
కాకినాడ

ఇంటర్ సీనియర్ చదువుతున్నారు. వయసు 16 సం॥లు. క్రికెట్, పుస్తక పఠనం–ముఖ్యమైన హాబీలు.

కుమారి పి. జయంతి

కేరాఫ్ శ్రీ పి. నారాయణ (సూపర్‌వైజర్)
2-8-23–వడ్డెపల్లి
వరంగల్–506 370

20 సం॥లు వయసు. బి. ఎస్ సి., (ఫైనల్) చదువుతున్నారు. టెన్నిస్ ఆడడం. చలన చిత్రాలు చూడడం హాబీలు.